నమస్తే తెలంగాణ
శుక్రవారం 24 నవంబర్ 2023


# వచ్చేది కారే..మళ్లీ కేసీఆరే సీఎం..

- కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు..
- చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్



రామకృష్ణాపూర్ : ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి , ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్



చెన్నూర్ రూరల్ : బాల్క సుమన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన దుగ్నెపల్లి గ్రామ మహిళలు

రామకృష్ణాపూర్, నవంబర్ 23: తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కారే... మూడవ సారి ముఖ్య మంత్రి కేసీఆర్ సారేనని చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. గురువారం క్యాతనపల్లి మున్సి పాలిటీలోని 5వ వార్డు అమరవాదిలో పంచ ముఖ ఆంజనేయ ఆలయంలో పూజలు చేసి ఎన్ని కల ప్రచారాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీ లోని 5వ వార్డు అమరవాదిలో ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయానికి రూ.22 లక్షలు మంజూరు చేయించి ఆలయ నిర్మాణానికి సహకరించిన చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని అమర వాది ప్రజలు తెలిపారు. రూ.35 లక్షలతో అమర వాదిలో బాక్స్ కల్వర్ట్, రూ.60 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్డు, గ్రామానికి ప్రధాన రహ దారి నిర్మిస్తున్న బాల్క సుమన్ వైపే తామంతా అండగా నిలుస్తామని తెలిపారు. అనంతరం రామకృష్ణాపూర్‌లోని ఆర్కే4 గడ్డ (శాంతినగర్) నుంచి బీ జోన్ మార్కెట్ ఏరియా సెంటర్ వరకు బీఆర్ఎస్ నాయకలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్య ర్యాలీ తీశారు. 3,4,18,19 వార్డుల ప్రజలతో బీ జోన్ సెంటర్‌లో సమావేశంలో పాల్గొన్నారు. రాజీవ్ చౌక్‌లో 17,20,21 వార్డుల ప్రజలతో నిర్వహిం చిన సమావేశంలో పాల్గొన్నారు. విఠల్ నగర్‌లోని ఆచార్య ప్రొఫెసర్ జయ శంకర్ సార్ విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 6,10, 22, 16వ వార్డుల ప్రజలతో సమావేశంలో పాల్గొన్నారు. ఎ జోన్ మసీదు చౌరస్తాలో 11,12,14 వార్డుల ప్రజలతో సమావేశం నిర్వహించారు. రామాలయం చౌర స్తాలో 1,2,13 వార్డుల ప్రజలతో నిర్వహించిన సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ జీవో 76లో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలో నాలుగు వేల ఇండ్ల పట్టాలిచ్చి ఇప్పిం చామని తెలిపారు. ఇండ్ల పట్టాలు ఇప్పించిన బాల్క సుమన్ ఆశీర్వదించడానికి బీ జోన్ సెంట ర్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి మహి ళలు భారీగా తరలివచ్చారు. సెంటర్‌లోని ప్రతి షాప్‌నకు కలియ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యాని ఫెస్టో ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌కు హై కమాండ్ ఢిల్లీ గులాములు, బీఆర్ఎస్ హైక మాండ్ తెలంగాణ ప్రజలని ఎవరు కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రజల చేతిలోనే పాలన ఉండాలంటే కారు గుర్తుకు ఓటు వేయాల న్నారు. రాజీవ్ చౌక్‌లో బాల్క సుమన్ అందిం చిన ఇండ్ల పట్టాలను చూపిస్తూ ఆనందంతో మురి సిపోయారు. పట్టా మీదా ఒట్టేసి కారు గుర్తుకే ఓటే స్తామన్న మహిళలు తెలిపారు. గులాబీ సునా మీలో గడ్డం సోదరులు గల్లంతు ఖాయమని, ముల్లెమూట సర్దుకొని తిరుగు ప్రయాణం తథ్యం అన్నారు. ఈ నాటి ప్రచారంలో నాయకులు డా. రాజా రమేశ్‌బాబు, అందుగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, ఆయా వార్డు కౌన్సిలర్లు, కార్య కర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మందమర్రిరూరల్ : శాంతి నగర్ లో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**చెన్నూర్‌లో..**

చెన్నూర్, నవంబర్ 22: చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. . పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆ ర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటా నిర్వ హించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, వేల్పుల సుధాకర్, రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీను, జోడు శంకర్, దోమకొండ అనిల్, తుమ్మ రమేశ్, వేముల శారద, మేడ స్రవంతి. మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయ కులు రాంలాల్ గిల్డా, జాడి తిరుపతి, నాయిని సతీశ్, ఆరీఫ్, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. ప్రచా రంలో, ర్యాలీలో పెద్ద సంఖ్యలో మహిళలున్నారు.



చెన్నూర్ : మాట్లాడుతున్న కళాకారుడు తగరం చిరంజీవి

**బాల్క సుమన్‌తోనే అభివృద్ధి**

చెన్నూర్, నవంబర్ 23: చెన్నూర్ నియోజకవ ర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ద్వారనే అభివృద్ధి జరిగిందని తెలంగాణ ఉద్యమ కళాకా రుడు తగరం చిరంజీవి అన్నారు. చెన్నూర్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ ఇక్కడి నుంచి తండ్రి, కొడుకులు గెలిచినప్పటికీ వారు చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆయన ఆరోపించారు. కనీసం బ స్టాండ్‌లో గుంతలను పూడ్చలేదన్నారు. బాల్క సుమన్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే బస్టాండ్‌లో సిమెంటు రోడ్లు నిర్మించారని తెలి పారు. చెన్నూర్ పట్ట ణంలో ప్రధాన రహ దారి వెడల్పుతో పాటు సెంట్రల్ లైటింగ్, చౌరస్తాల్లో ఫౌంటేన్ల నిర్మాణం, రూ 10 కోట్లతో 50 పడకల దవాఖాన నిర్మాణం, కేసీఆర్ పార్కు, పెద్ద చెరువు, కుమ్మరి కుంట మినీ ట్యాంకు బండ్ నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి పనులు చేశారని తెలి పారు. బాల్క సమన్‌ను భారీ మెజార్టీతో గెలిపిం చాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు ఎస్‌కే జలీల్, దాసరి శ్రీకాంత్, రాదండి రాజ్‌కుమార్, చకినారపు ప్రశాంత్, ఎండీ నజీంఖాన్ పాల్గొన్నారు.

**కోటపల్లి మండలంలో..**

కోటపల్లి, నవంబర్ 22 : బాల్క సుమన్‌ను అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావ్ కోరారు. కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి, సిర్సా గ్రామాలలో వైస్ ఎంపీపీ వాల శ్రీని వాస్ రావ్, జడ్పీ కోఆ ప్షన్ సభ్యులు అజ్గర్ మోహియొద్దీన్, పీఏ సీఎస్ చైర్మన్ పెద్ద పోలు సాంబాగౌడ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. చెన్నూర్ నియోజకవర్గ అభివృ ద్ధికి ఎనలేని కృషి చేసిన బాల్క సుమన్‌ను రెండ వసారి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించు కోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. భీమ్లానాయక్ సింగర్ దుర్గవ్వను మం డల నాయ కులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్‌లు ఓంకారి రజిత, పెద్దింటి పున్నంచంద్, ఎంపీ టీసీ మారిశెట్టి తిరుపతి, యూత్ నాయకులు సాదిక్ తదితరులున్నారు.



చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కాంగ్రెస్ ఒక్క హామీని కూడా అమలు చేయదు**

చెన్నూర్ రూరల్, నవంబర్ 23: కాంగ్రెస్ మోసా పూరిత హామీలిస్తున్నదనీ, అందులో ఒక్కటి కూడా అమలు చేయదని, ఆ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్‌కు ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పాలని చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి తెలిపారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆదేశాల మేరకు చెన్నూర్ మండలంలోని సుబ్బరాంపల్లి, ఒత్కులపల్లి, నాగాపూర్, కిష్టంపేట, కొమ్మెర, పొక్కూర్, ముత్తరావుపల్లి, సుందరశాల, కత్తర శాల గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలతో ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడు తూ.. కర్ణా టకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే మనకు కూడా అలాంటి పరిస్థితులతో ఇబ్బందులు పడా ల్సివస్తుందని గ్రామస్తులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, రైతులకు మూడు గంటల కరెంటే చాలని చేసిన ప్రకటనలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ఖాళీ అయిందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫేస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాలను ఒక్కొటిగా గ్రామస్తులకు వివరించారు. చెన్నూర్ పట్టణంలో మంత్రి కేటీఆర్ రోడ్ షోకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్ రావు, పలు గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, నాయకులున్నారు.



చెన్నూర్‌లో బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న ముస్లిం మహిళలు

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన మహిళలు**

చెన్నూర్ రూరల్, నవంబర్ 23: దుగ్నెపల్లి గ్రామంలో జడ్పీటీసీ మోతె తిరుపతి ఆధ్వర్యంలో సుమారుగా 120 మంది మహిళలు, వివిధ గ్రూప్ సంఘాల బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ సీనియర్ నాయకురాలతో పాటు గ్రామంలోని వివిధ గ్రూప్ సంఘాల మహిళలకు ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లో ఉన్న మహిళా కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, మహిళలను గుర్తించడం లేదని విప్‌కు మహిళలు తెలిపారు. సీఎం కేసీఆర్ మహి ళలకోసం అనేకమైనటువంటి పథకాలను తీసువ చ్చారని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి బాల్క సుమన్ సమక్షంలో బీఆ ర్ఎస్‌లో చేరినట్లు మహిళా కార్యకర్తలు తెలిపారు. దీంతో దుగ్నెపల్లిలో కాంగ్రెస్ ఖాళీ అవుతున్నట్లు జడ్పీటీసీ తిరుపతి అన్నారు. బాల్క సుమన్ గెలుపే ధ్యేయంగా పని చేస్తామని యువకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రత్న సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి మండలంలో..**

మందమర్రి రూరల్, నవంబర్ 23: మందమర్రి పట్టణంలో వాడవాడల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతినిధులు గురు వారం ఇంటింటా ప్రచారం చేశారు. మ్యానిఫె స్టోను ఇంటింటా వివరించారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిం చడం పక్కా అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి బొరిగం, వెంకటేశ్, కోడి సుదీప్ కుమార్, పిట్టల రవి, ఎండీ గౌస్, మల్లక్క తదిత రులు పాల్గొన్నారు.



కోటపల్లి : రొయ్యలపల్లిలో సింగర్ దుర్గవ్వను సన్మానిస్తున్న మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు



కోటపల్లి : నాగంపేట గ్రామంలో ప్రచారంలో..



చెన్నూర్ రూరల్ : సుబ్బరాంపల్లిలో